

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త** వినాయక చవితిని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్, కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని వారు ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే గణనాథున్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని సూచించారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలకు వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా, ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని, స్వామి వారి ఆశీసులతో జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.

## మంత్రి నారాయణను సత్కరించిన గునుకుల దంపతులు



**నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త=విద్య** ఏఎంసి డైరెక్టర్‌గా ఎంపికైన గనుకుల విజయలక్ష్మీ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు మంగళవారం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణను నగరంలోని స్థానిక ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలు సుకున్నారు. గునుకుల దంపతులు మంత్రి నారాయణకు శాలువాలు కప్పి, అరుదైన మెక్కను అందించి ఘనంగా సత్కరించా రు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఎన్నికల్లో మంత్రి నారాయణ సతీమణి, తెలుగుదేశం విజయం కోసం కృషిచేసిన పొంగూరు రమాదేవి తో పాటూ విస్తృతంగా పర్యటించిన విజయలక్ష్మీకి ఏఎంసి డైరెక్టర్‌గా నామినేటెడ్ పదవి ఇప్పేంచుదుకు కృషిచేసిన నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ

- విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలి
- మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలి
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలి



**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందికి సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్దించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సు లతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.

## నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే




**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డితో పాటు పరిశీలకులు కోవెలమూడి రవీంద్ర(గుంటూరు మేయర్), పూల నాగరాజు(ఆర్టీసీ కడప జోన్ చైర్మన్) ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పార్లమెంటు, అనుబంధ, సాధికార కమిటీల ప్రతిపాదనల స్వీకరణ కార్యక్రమంలో పాలుపంచుకున్న సోమిరెడ్డి నంద్యాలకు రాష్ట్ర పార్టీ పరిశీలకునిగా రావడం చాలా ఆనందంగా ఉందని, అందరి అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని, కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం



**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త - వైద్యం** జిల్లా ప్రజలందరికి విఘ్నాలను తొలగించే గణనాథుడు సకల శుభాలు ప్రసాదించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం వినాయక చవితి పర్వదినం పురష్కరించుకుని మంత్రి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా వినాయక చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి సకల శుభాలు ఆ గణనాథుడు అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలందరిపై వినాయకుని ఆశీస్సు లు పుష్కలంగా ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు కోవూరుప్రజలపై ఉండాలి



**కోవూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** గణనాధుని ఆశీస్సు లు కోవూరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు కోవూరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్లో టిడిపి సీనియర్ నాయకులు సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలను మంగళవారం రాత్రి నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని రైతాంగమంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా ఆమె వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్ రెడ్డి బెజవాడ వంశీకృష్ణారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి నల్లపురెడ్డి సురేష్ రెడ్డి గాది రాజు అశోక్ కుమార్ వేమారెడ్డి హరికృష్ణ రెడ్డి ఇంత మల్లారెడ్డి అనిల్ అల్తాఫ్ దేవి రెడ్డి సురేష్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పరంధామి రెడ్డి తదితరులున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 22868 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 58.080 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.722 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు చెక్ : మంత్రి పొంగూరు నారాయణ




**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థనిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే స్మార్ట్ కార్డులు పంపిణీనెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంత్రి నారాయణ మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ముందుగా డివిజన్లకు విచ్చేసిన మంత్రి నారాయణ కు టిడిపి శ్రేణులతో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబునాయుడు పాలనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా తొమ్మిది జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇస్తున్నామని, త్వరలోనే మిగతా అన్ని జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఆగష్టు నెల 25వ తేది నుండి పాత రేషను కార్డులు స్థానంలోనే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. 25 వ తేది నుండి 31 వరకు ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, సెప్టెంబర్ 1 వ తారీఖు తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63 వేల 419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులకు ఎటువంటి పైకం చెల్లించనవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,కమిషనర్ నందన్,ఆర్డిఒ అనూష, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,48వ డివిజన్ ప్రెసెండిట్ పెంచల బాబు,ఇంచార్జ్ కీర్తి,బూత్ కన్వీనర్ హుసేన్

## ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడుపుతున్నాను

- మనీ స్కామ్ కేసులో దోషిని పట్టుకున్న ఘనత మాది
- పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డాడు
- మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా చేశాడు
- మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి అక్రమాలను ముందు సరి చేయమని మాజీ మంత్రి కాకాణికి హితవు
- ప్రశాంత కావలిలో చిచ్చు పెడితే సహించేది లేదని కాకాణికి హెచ్చరించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త - వైద్యం** ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతోనే నేను క్వారీ ఏర్పాటు చేశాను, ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరు అభ్యంతరం చెప్పలేదు. కానీ 2023లో నేను టీడీపీ అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయి. చట్టవిరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించారు. నేను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చింది కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్ కుమార్‌రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణ మండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజీ, స్కూల్, అన్ని ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్ల సహాయంతో క్వారీలో నా ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీ షీటర్లతో నిరంతరం బెంగుళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రతాప్ రెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా మార్చారని తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కాకాణి నిజాయితీ గల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత నా క్వారీకి రావాలని, నేను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, నేను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు. మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికి తెలుసునని, కావాలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికి లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీంతో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు. సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం నేను త్రికరణ శుద్దిగా శ్రమిస్తున్నానని, ఒక వైపు సంక్షేమపథకాలు, మరో వైపు అభివృద్ది పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రతిపక్షాలు కావలిలో కక్షలు, వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. నన్ను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికి కృతజ్ఞతలన్నారు. గెలిచి ఏడాది మూడు నెలలు పూర్తయ్యాయని, ఈ కాలంలో నా శరీరాన్ని జీవితాన్ని, వ్యాపారాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని అన్నారు. కావలి ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పమిడి రమేష్ చౌదరి, బీద గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, అల్లం హనుమంతరావు, బండి శ్రీనివాసులురెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు, మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పాలిసెట్టి, పొట్లూరు శ్రీనివాసులు, మహాజన సైన్యం సురేంద్ర, తిరువీధి ప్రసాద్, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, ఉప్పుటూరి బాల గురుస్వామి, గంగినేని వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు విలువైన సూచనలను అందించండి - ఈ.ఆర్.ఓ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 26,ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు.ఎస్ఎస్ఆర్ 2025 ఎలక్టోరల్ రోల్ సవరణలపై చర్చలు జరిపేందుకు ఎన్నికల సంఘం చట్టపరమైన, అధికారుల జవాబుదారీతనానికి కట్టుబడి ఉందని వివరించారు.ఎస్ఎస్ఆర్ 2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామని తెలిపారు. ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో, ఒకే పోలింగ్ బూత్ పరిధిలోఉండేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ధనంజయ్, సంజయ్ కుమార్, మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ నుంచి చాట్ల నరసింహారావు, అజయ్ రెడ్డి, సిపిఎం నుంచి కత్తి శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ నుంచి సాయి రామ్, 117నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు టీడీపీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్గి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు.



## వేమిరెడ్డి దంపతుల ఆత్మీయ విందులో మంత్రి అనగాని సత్యప్రసాద్



**నెల్లూరు రూరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త** రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నెల్లూరు మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలు అందించిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రితో పాటు నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి త్రిసభ్య కమిటీలో సభ్యులైన చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని, ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ దూండి రాకేష్‌లు వేమిరెడ్డి దంపతులను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యేలు ఇంటూరు నాగేశ్వర రావు, కాకర్ల సురేష్‌లు చర్చించుకున్నారు. ఈ భేటీలో వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, పర్యావరణ కార్పొరేషన్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఛైర్మెన్ జెడ్ శివప్రసాద్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన సంగం మండలం నాయకులు



**సంగం ఆగష్టు 26 ప్రభాతవార్త** సంగం మండలం చెర్లో వంగల్లు,మర్రిపాడు టిడిపినాయకులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. వంగల్లు భీమేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పగడాల రఘురామయ్య,మర్రిపాడు శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం కమీటి అద్యక్షులు మందిపాటి శ్రీహరిరెడ్డి, సంగం సహకారం సంఘం డైరక్టర్ జనార్ధన్‌రెడ్డి పలువురు మంత్రిఆనంకు పుష్పగుచ్చంఇచ్చిశాలువాకప్పిసన్మానించారు.మంత్రికిప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు - తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మండలంలోని ప్రజలు వినాయక చవితి వేడుకలు వారి కుటుంబ సభ్యులతో అత్యంత వైభవంగా జరుపుకోవాలని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని వారి కుటుంబ సభ్యులకు వినాయక ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా వినాయక చవితి వేడుకల్లో ఎలాంటి అవాంఛక సంఘటన జరగకుండా స్వామివారిని కోరుకుంటున్నాను.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి



**మర్రిపాడు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను మంగళ వారం జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన పాఠశాలల రికార్డులను, ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్‌లెట్‌లను పరిశీలించారు. సింగన పల్లి ఉర్దూ, కదిరినేనిపల్లి ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని, సిలబస్ సకాలం లోపూర్తి చేసి ఉన్నారన్నారు. అనంతరం కంపసముద్రం ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ-1 తిరుపతయ్య, ఎంఇఒ-2 ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నలంద వరల్డ్ స్కూల్ నందు వినాయక చవితి వేడుకలు



**కావలి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ నందు ఉన్న నలంద వరల్డ్ స్కూల్ నందు వినాయక చతుర్థి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టితో తయారు చేసిన వినాయకుని కి విశేష పూజలు చేయడం జరిగింది అన్ని రకాల పిండి వంటలతో మహా నైవేద్యం సమర్పించారు ఈ వేడుకలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నలంద వరల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఫహీమ్ మాట్లాడుతూ వినాయక చతుర్థి అనే పండుగ చారిత్రాత్మక ప్రత్యేకత కలిగినదని వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు అనుగుణంగా చెరువులో వచ్చే మట్టితో వినాయక ప్రతిమలను చేసి అనేక రకాల ఔషధ గుణాలున్న పత్రాలతో పూలతో పండ్లతో పూజలు చేయడం ద్వారా మనమందరం ఆరోగ్యాన్ని ఆనందాన్ని పెంపొందించుకో గలమని తెలియజేశారు ఇందులో భాగంగానే నలంద వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుని పూజించడం ద్వారా మనము అనేక ఆటంకాలు నుండి తప్పించబడి సర్వసుఖాలను పొందుతామని తెలియజేశారు విద్యార్థులు ఈ సందర్భంగా మట్టి ప్రతిమలతోనే పూజ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మట్టి గణపతులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదాం

**కావలి, ఆగస్ట్ 26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్నీ కాపాడుదామని కావలి సొసైటీ ఫర్ సోషల్ ఛేంజ్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మంగళవారం కోరారు. ఈ సందర్భంగా కూనం తాటి మాట్లాడారు వినాయక చవితి ప్రకృతికి ప్రతిరూపమని, వినాయక చవితికి ఉపయోగించే పత్రి కూడా ప్రకృతికి ప్రతిరూపమని, వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కదా అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితో చేస్తే మంచిదన్నారు వివిధ రకాల కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేస్తే నీళ్ళు పూర్తిగా కలుషితమైపోతాయని తెలియజేశారు. మట్టి వినయాకుడితో అయితే కాలుష్యం అనే ప్రశ్నే వుండదన్నారు. అందువల్ల మట్టి వినాయకుడిని పూజించడం మనకీ పర్యావరణానికీ మంచిదన్నారు పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా తనను మట్టితో చేసేవారినే ఇష్టపడతాడుతారన్నారు. విగ్రహాన్ని నిమజ్జనం చేయటానికి నదులు,కాలువలు అందుబాటులో లేకుంటే పిల్ల కాలువల్లో అయినా శ్రద్ధగా నిమజ్జనం చేయొచ్చు. అవి కూడా అందుబాటులో లేని నగరవాసులు శుభ్రం చేసిన బక్కెట్ నీళ్ళలో మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయవచ్చునన్నారు. ఆ మట్టి నీళ్లను చెట్లకు వేసుకోవచ్చునన్నారు.

## బాబురావుకు ఆర్థిక సహాయం చేసిన బ్రాహ్మణ మహా సంఘం



**కావలి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కావలి పట్టణం ,ముసునూరు రామాలయంలో అర్చకులుగా పనిచేస్తు కావలి బాల కృష్ణారెడ్డి నగర్ సాయిబాబా గుడి వెనుక అద్ద ఇంటిలో నివాసం ఉంటున్న బాబురావు కు కాలికి యాక్సిడెంట్ అయిన సందర్భంగా మంగళవారం కావలి బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ పివీఎస్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తెలికేపల్లి రమేష్, ప్రాంతీయ కార్యదర్శి ఏవి చలపతిరావులు మంగళవారం బాబురావుని పరామర్శించి యాక్సిడెంట్ గురించి తెలుసుకొని ఆయనకు వైద్య, ఇతర ఖర్చులకు 29 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పడం జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడారు బాబురావు కాలు ఫ్యాక్చర్ కావడంతో కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి వైద్యశాలలో చేరడం జరిగిందనీ వైద్యశాల వైద్యులు డాక్టర్ మంచికంటి రామస్వామి పెద్ద మనసుతో ఉచితంగా ఆపరేషన్ చేసి ఉచితముగా మందులు ఇచ్చి వారి దయాగుణాన్ని చాటుకోవడం జరిగిందని ఈ సందర్భంగా బాబురావు మరియు బ్రాహ్మణ మహా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశామని తెలియజేశారు .

## గోనుపల్లిలో మృతుని కుటుంబానికి రాజా రెడ్డి ఆర్థిక చేయూత



**గోనుపల్లి(రాపూరు), ఆగష్టు26ప్రభాతవార్త :** మండలంలోని గోనుపల్లి గ్రామంలోని బోంతల సంఘం కాలనీలో మంగళవారం మృతి చెందిన బోలా వీరమ్మ కుటుంబానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామాధ్యక్షుడు ఈగా రాజా రెడ్డి రూ.5 వేల ఆర్థిక నగదు సాయం అందజేశారు. వీరమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాజా రెడ్డి మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కర్మకాండల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదు సాయం చేశారు. గ్రామంలో పేదలు మరణిస్తే వారి కర్మకాండలకు రాజా రెడ్డి తన సోంత నిధుల నుండి రూ.5వేల నగదు సాయం అందిస్తున్నారు.

## అయ్యవారిపల్లి విఆర్ఒను మార్చాలంటు ఆందోళన



**సీతారామపురం ఆగష్టు 26 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి రెవిన్యూ విఆర్ఒను మార్చాలని కోరుతు మంగళవారం సీతారామపురం తహసిల్దారు షేక్. ఫజిహా కు అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అయ్యావారిపల్లి రెవిన్యూ పరిధిలో ప్రస్తుతం పనిచేస్తున్న విఆర్ఒ గత కొన్ని సంవత్స రాల నుండి అయ్యావారిపల్లి విఆర్ఒగా కొనసాగుతున్నారని అయితే రైతులకు మాత్రం ఎటువంటి సేవలను అందించడం లేదన్నారు. రైతుల సమస్యలపై ఎన్ని అర్జీలు ఇచ్చినా కనీసం స్పందన లేదన్నారు. గతంలో విఆర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా మండల స్ధాయి అధికారులు కనీసంపట్టించుకోలేదన్నారు. అయ్యావారిపల్లి గ్రామంలో భూ యజమానులు భూములకు భద్రత లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. కావున సీతారామపురం మండలానికి నూతన బాద్యతలు చేపట్టిన తహసిల్దారు ప్రత్యేక చొరవ తీసుకొని అయ్యావారిపల్లి రెవిన్యూకు వేరోక విఆర్ఒను కేటాయించి రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బొగ్గవరపు రత్నం మాల్యాద్రి, శ్రీనివాసులు, కోనా, తదితరులు పాల్గోన్నారు.

## గుర్తుతెలియని రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

**కావలి, ఆగస్టు 26 ప్రభాత వార్త:** కావలి జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి టెట్టు రైల్వే స్టేషన్ల మధ్య దిగువలైన్లో వెళుతున్న గుర్తుతెలియని రైలు నుండి జారిపడి నందున కలిగిన గాయములకు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సోమ్రా నాగేసియా(30) అను వ్యక్తి మృతి చెందడం జరిగిందనీ. కావలి జి ఆర్ పి ఎస్సై కే వెంకట్రావు బుధవారం తెలియజేశారు మృతదేహమును కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించసముజరిగిందన్నారు కావలి జి ఆర్ పి ఎస్ఐ కె.వెంకట్రావు దర్యాప్తు చేస్తున్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**వింజమూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండలో పంచాయతీలోని ఎస్టీ కాలనీ నందు ఎంపీ ల్యాండ్స్ నిధులతో 8 లక్షల రూపాయల వ్యయం చేసి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఈ నెల 29వ తేదీ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభం చేస్తున్నట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు అన్నపరెడ్డి తిరుపాల్‌రెడ్డి తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గుండెమడగల గ్రామంలో స్మార్ట్ కార్డుల పంపిణీ



**వింజమూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి నరసప్ప నాయుడు గాలి రామ్మోహన్ నాయుడు మండల బీసీ సెల్ నాయకులు మాజీ సర్పంచ్ బుర్రల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డులు కార్డుదారులకు అందజేశారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు పాలనా అంశాలపై సంస్కరణలు చేపడుతూ పారదర్శకమైన పాలనను అందిస్తుందన్నారు. అందులో భాగంగానే రేషన్ లబ్దిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో ఎంపీడీఓ సీతారామాంజనేయులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలతో మమేకమై కార్డులను పంపిణీ చేశారు. పొందిన ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస్ రెడ్డి, పి.నరసింహారెడ్డి, వీఆర్వో నరసింహారెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుర్తింపు కార్డుల స్మార్ట్ కార్డు



**వింజమూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిధిలోని బొమ్మరాజు చెరువులో తెలుగుదేశం నాయకులు వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర యాదవ్ సచివాలయ సిబ్బంది అధికారులతో కలిసి స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకత వకలను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అధునాతన సాంకేతికత కూడిన స్మార్ట్ కార్డులను రూపొ ందించింది అన్నారు. స్మార్ట్ కార్డులతో ఎలాంటి అవినీతికి తావు ఉండదు. ఈ కార్డు ఒక గుర్తింపు కార్డుల పని చేస్తుందన్నారు. ఉద్యోగ రీత్యా చదువు రీత్యా గాని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతంలో చౌక దుకాణంలో నిత్యవసర సరుకులను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పంచాయతీ కార్డు సభ్యురాలు జయలక్ష్మీ, పశుసంవర్ధకశాఖ సహాయకులు పి.శేఖర్, నాయకులు తెలచాల కృష్ణయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## శివలింగాన్ని దొంగలించిన వ్యక్తులు పట్టివేత

**అల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని నార్త్ ఆములూరు గొల్లపాలెం సమీపంలోని పాత శివాలయంలో శివలింగాన్ని దొంగలించిన వారు కోవూరు ప్రాంతానికి చెందిన ఉమ్మడిశెట్టి హరికృష్ణ. షేక్ వాజిద్ అహ్మద్. పాండిచ్చేరి కుమార్. యాటగిరి శ్రీనివాసులు. అనంతపురం జిల్లా. ముదిగుబ్బ కు చెందిన శ్రీనివాసులు అనే ఐదు మంది వ్యక్తులు ను మంగళవారం అల్లూరు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ముద్దాయిలను పట్టుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. అల్లూరు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి వివరాలు మేరకు ఈనెల 15వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో నార్త్ ఆములూరు గ్రామ సమీపంలోని గుడ్లపాడు ప్రాంతంలోనికి మినీ వ్యాన్ లో వచ్చిన దొంగలు వాహనాన్ని శివాలయం ముందు పార్కు చేసి ఐదు మంది వాహనం దిగి గడ్డపారలతో శివలింగం చుట్టూ తవ్వి శివలింగాన్ని ఐదు మంది కలిసి వాహనంలో ఎక్కించి కోవూరు కు తీసుకొని వచ్చి ఈనెల 16వ తేదీ కోవూరు గ్రామ శివారు ప్రాంతంలోకి తీసుకుని వెళ్లి రాతి శివలింగాన్ని పగలగొట్టగా అది 52 ముక్కలు అవ్వగా అందులో వారికి నాలుగు రాగి నాణేలు దొరికినవి వాటిని పంచుకొని ఎవరి ఇళ్లకు వారు వెళ్ళినారు. ఆ ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది.

## రామిశెట్టి ట్రస్టు సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త:** బోగోలు మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల కొండ బిట్రగుంట నందు, రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు, టైలు, బ్యాడ్జీలు మండల విద్యాశాఖ అధికారి ఎమ్. జయమ్మ ద్వారా అందజేశారు. జయమ్మ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా రామిశెట్టి సుబ్బారావు పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని వివరించారు, ఈ సందర్భంగా రామస్వామి పాలెం గిరిజన విద్యార్థులకు సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ ఎమ్. ప్రసాదరావు అల్పాహారం కోసం 2500 రూపాయలు ఎమ్.ఈ.ఓ గారికి అందజేశారు. తద నంతతరము పాఠశాల విద్యార్థులు "పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులకు ఎమ్.ఈ.ఓ బహుమతులు అందజేశారు. తదనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయిని డేగా. విజిత ను పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్.ఈ.ఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ ఎమ్. జయమ్మ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని సిహెచ్.సుజాత, సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు, ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరమ్మ , ఉపాధ్యాయులు వి.వి బ్రహ్మయ్య విజయలక్ష్మి సిఆర్‌పి లు రవి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సహాయ నిధి పంపిణి



**బిట్రగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవురుపల్లి పంచాయతీకి చెందినటు వంటి షేక్ ఖాదర్ భాషా ఆరోగ్యం బాగాలేక చెన్నై విజయ హాస్పిటల్ లో మరణించారు, షేక్ ఖాదర్ బాషా భార్య షేక్ ఫర్జానా కు 304745/ (మూడు లక్షల నాలుగు వేల ఏడువందల నలభై అయిదు రూపాయలు ) సీఎం రిలీఫ్ ఫండ్ ను అందచేసిన కావలి శాసనసభ్యులు దగు మాటి కృష్ణారెడ్డి మంజూరు చేయగా ఆర్థిక సహాయం ను కోవురుపల్లి టీడీపీ నాయకులు ఇందుపురు రామ మోహన్ రెడ్డి, నాటకరాని శీనయ్య, నాటకారని రంగయ్య, నాటకారని భాస్కర్.బాధితురాలికి అందజేశారు.

## రైతులు యూరియాను అధికంగా వాడితే నష్టం




**చేజర్ల ఆగష్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని యడగారు సాగు చేస్తున్న వరి రైతులు అధిక శాతం నత్రజని వాడితే పంటలకి తెగుళ్ల ఎక్కువగా ఆశించి ఖర్చు పెరిగి రైతులకు నష్టం వాటిల్లితుందని పొదలకూరు వ్యవసాయశాఖ ఏడిఏ శివనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నెన్నూరు. నాగలు వేలటూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై రైతులతో పలు సూచనలు సలహాలు అందించారు. యూరియాను తక్కువ మోతాదలో వాడడం వల్ల వరి పంటలో వచ్చే తెగుళ్ళు తగ్గి దిగు బడి పెరుగుతుందని అన్నారు. అంతే కాకుండా ప్రతి రైతులు పంటను నమోదు చేసుకోవాలని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులను సబ్సిడి ద్వారా రైతులకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు అచ్చాల నారాయణరెడ్డి, ఏఇఒ సుజాత, మండల వ్యవసాయాధికారి బి జ్యోత్స్న, వ్యవసాయ అధికారులు నాగభూషణం, శ్రీను రైతులు పాల్గోన్నారు.

## అట్టహాసంగా డాక్టర్ అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త :** డాక్టర్ అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈకార్యక్రమానికి బుచ్చిరెడ్డి పాళెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, మోర్ల మురళీ ,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, అర్బన్ పొదుపు మహిళలు పెద్దఎత్తున పాల్గోన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వయంగా కేకుకట్ చేసి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీకి. పఠాన్ నస్రీన్‌కి తినిపించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాయకులు మోర్ల మురళీకి కేకు కట్ చేసి తినిపించారు. డాక్టర్ అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అద్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి పట్టణ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**చేజర్ల ఆగష్టు 26 ప్రభాతవార్త :** రేషన్‌కార్డు దారులకు నిత్యవసర సరుకుల పంపిణిలో పారదర్శకత ఉండేందుకు అవకతవకలు అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణికి శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్. సిరాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం చేజర్లలలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డితో కలిసి మహిళలకు స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేశారు. అనంతరం మండల పార్టీ అద్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడు తు ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ కార్డులలో బయొమెట్రిక్ డేటా, క్యూఆర్ కోడు వంటి ప్రత్యే కతలు ఉన్నాయన్నారు. లబ్దిదారులకు సులభంగా ఎక్కడ నుండైనా సరుకులు తీసుకునే అవకాశం ఉంటుం దని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలందరు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో స్మార్ట్‌కార్డులు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఆత్మకూరు నియోజకర్గ శాసనసభ్యులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, మహిళలు పాల్గోన్నారు.

## గుర్తు తెలియని వాహనం తీసుకొని వ్యక్తి మృతి

**కావలి, ఆగస్టు26, ప్రభాతవార్త:** పాత బిట్రగుంట గ్రామానికి చెందిన కందుకూరి రాగేశ్వరరావు(68) నీ గుర్తుతెలివాహనం ఢీకొని మృతి చెందడం జరిగింది కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు బోగోలు మండలం, పాత బిట్రగుంట గ్రామానికి చెందిన కందుకూరి రాగేశ్వరరావు అనునతను పూలు వ్యాపారం చేసుకుని జీవిస్తుండేవాడని తెలియజేశారు తేదీ 25.8.2025న రాత్రి సమయంలో కావలి నుండి తన యొక్క మోటార్ సైకిల్ పై తన గ్రామానికి వెళ్తుండగా కావలిముసునూరు టోల్ ప్లాజా సమీపంలో బట్టలదిన్నె రోడ్డు వద్ద జాతీయ రహదారి పై ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొని రాగేశ్వరరావుకి బలమైన గాయాలు కావడం జరిగిందన్నారు, చికిత్స నిమిత్తము కావలిలోని ప్రవీణ్ హాస్పటల్లో చేర్పించడం జరిగిందన్నారు అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తము నెల్లూరు అపోలో హాస్పిటల్ కు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు అక్కడి డాక్టర్లు పరీక్షించి మృతి చెందడం జరిగిందని తెలపడం జరిగిందన్నారు. రాగేశ్వరరావు మృతి చెందిన విషయం గురించి అతని భార్య అయిన కందుకూరి పరమేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు బుధవారం కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పొటో01,02

## గ్రావెల్ మాఫియాను అంతం చేస్తా

**దగదర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** దగదర్తి మండలం వెలిపోడు పంచాయతీ, కామినేనివారిపాలెంలో గ్రావెల్ మాఫియా అరికట్టేందుకు మంగళవారం మైనింగ్, పోలీసు యంత్రాంగంతో కలిసి పరిశీలించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల కోసం నిరుపేదల కోసం గ్రామంలోని చెరువుల నుండి మట్టిని ఇసుకను వాడుకోవచ్చు అన్న ఆదేశాలు జారీ చేసిన నిబంధనలను బేకాతరు చేస్తూ ఈ రోజు దగదర్తి గ్రామంలోని కొంత మంది గ్రామస్తులు ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు వారి ఇళ్లకు మట్టిని తోలుకుంటుంటే అధికారులు వచ్చి వారిని అడ్డుకోవడం జరిగింది. ఈ విషయాన్ని వెంటనే గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ అయిన మాలేపాటి సుబ్బానాయుడు కి ఫోన్లో తెలియజేయడం జరిగింది. ఆయన హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని అధికారులను అడుగగా పర్మిషన్ లేనందున అడ్డుకున్నామని తెలిపారు. గ్రామస్తులు ఇంటి నిర్మాణాలకు వారి గ్రామంలోని చెరువులో మట్టి తోలుకోవచ్చని ఆ అధికారం గ్రామస్తులకు ఉందని వారికి తెలియజేశారు. అదే విధంగా దగదర్తి మండలంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ రవాణా మీకు కనిపించడం లేదా రైతుల ఇళ్లకు తోటుకుంటుంటేనే కనిపిస్తుందా అని మండిపడ్డారు. మైనింగ్ అధికారులైన టెక్నికల్ అసిస్టెంట్ వాణిశ్రీ, వెంకటేశ్వర్లు తీసుకొని వెలిపోడు పంచాయతీలోని కామినేనిపాలెంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ సంఘటన స్థలానికి తీసుకొచ్చి సాక్షాధారాలతో సహా చూపించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ గ్రావెల్ లోడ్ చేస్తున్నటువంటి 200 హిటాచి ప్రొక్లైన్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ మైనింగ్‌ను సహించేది లేదని, తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తెచ్చే ఏ కార్యక్రమాన్ని సహించనని వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులతో మాట్లాడం జరిగింది. దగదర్తి మండల తహశీల్దార్ పి.కృష్ణ సమక్షంలో మైనింగ్ అధికారులు రెవెన్యూ వారికి సీజ్ చేసినటువంటి నోటీసులను అందించడం జరిగింది. సీజ్ చేసినటువంటి వెహికల్ తాళాలను వెలిపోడు వీఆర్వో కోటేశ్వరరావు, వీఆర్ఏ రోశయ్యలకు అప్పగించడం జరిగింది. వీరితో పాటు కామినేనిపాలెం వెలుపోడు రైతులు ఉన్నారు. మాలేపాటి సుబ్బానాయుడు చేసిన మంచి పనికి గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నాని అన్నారు.

## వినాయకుడి మండపాలను పరిశీలించిన సిఐ



**మనుబోలు ఆగష్టు 26 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని పలు వినాయక మండపాలను మంగళవారం సిఐ రామ కృష్ణా రెడ్డి మంగళవారం ఎస్ఐ శివరాకేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలతో వారు మాట్లాడారు. వినా యక ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. భారీ పేలుడు, మందుగుండు సామాగ్రి విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం బిసి కాలనీలో నల్లమందు పేలి ఒకరు మృతి చెందగా పలువురు కి గాయాలు అయ్యాయయని గుర్తు చేశారు. అలాంటి వాటిని ఉపయోగించరాదని మరలా పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వినాయక ఉత్సవ కమీటి వారు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

## సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కె.వి.ఎస్ పెయింట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ వారి సహకారంతో డైకాస్ రోడ్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా ఉచితంగా 250 మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.ఎస్ పెయింట్స్ అధినేత కె.వి.ఎస్ చంద్రమౌళి, డైరెక్టర్ కె కె.వి.ఎస్ ధనేష్ నాయుడు, సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్, షేక్ నామతుల్లా, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు



**ఆత్మకూరు, ఆగస్టు26,ప్రభాతవార్త :** వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి తెలుగువారి తొలి పండుగ అని ముఖ్యంగా రైతులు, విద్యార్థులకు ఎంతో ప్రీతిపాత్రమైన పండుగన్నారు. తెలుగువారు ఏపనిచేయాలన్నా ఎలాంటి విఘ్నాలు కలుగకుండా చూసేందుకు తొలుత గణపతికి పూజలు చేస్తారన్నారు. ప్రజలందరూ వినాయకచవితి పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ప్రతిభావంతులకు మెడికల్ క్యాంప్ 30న

**మర్రిపాడు, ఆగస్టు26,ప్రభాతవార్త :** ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 30వ తేదీ విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు సమగ్ర శిక్ష నెల్లూరు వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారని మర్రిపాడు మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మిలు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్‌కు 6నుంచి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని, వీరికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉపకరణాలకు సిఫార్సు చేస్తారన్నారు. దివ్యాంగ విద్యార్థులు 3పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికేట్, ఆధార్‌కార్డ్, యుడిఐడి గుర్తింపు కార్డు తీసుకొని క్యాంప్‌కు హాజరు కావాలన్నారు. శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలింకో సంస్థ ద్వారా వినికిడి యంత్రం, వీల్‌ఛైర్ సిపిచైర్, రొలేటర్స్ ఎంఆర్ కిట్స్, బ్రెయిలీ కిట్ తదితర ఉపకరణాలను త్వరలో అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** వినాయక చవితి రోజున పర్యావరణ హితాన్ని కోరుతూ, ప్రతి ఇంట్లో మట్టి గణపతిని పూజించాలని నెల్లూరు ఆర్డీఓ ఎన్‌ఎస్ అనూష పిలుపునిచ్చారు. నెల్లూరులోని శాంతినగర్‌లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆర్డీఓ అనూష పాల్గొన్నారు. స్థానిక ప్రజలకు విద్యార్థులకు గణపతి బొమ్మలను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వినియోగంతో తయారు చేసే వినాయక విగ్రహాల వలన ఏర్పడే కాలుష్యంపై అవగాహన కల్పించారు. మట్టి గణపతిని పూజించాలని, సహజ సిద్దంగా దొరికే రంగులను వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను కళారూపాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయ ఈఈ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ఇళ్ల నిర్మాణంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోండి



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో, గత వైసీపీ ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడి గ్రామంలో నిర్మించిన పక్కా ఇళ్ళు నివసించేందుకు అనువుగా లేవని, ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయని బీజేపీ నేత మిడతల రమేష్ ఆరోపించారు. ఈ మేరకు నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లేఖ పంపుతున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నగరంలోని పేద ప్రజలకు, కొండ్లపూడి గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వం 212 ఇళ్లు మంజూరు చేయగా ఆ ఇళ్ల నిర్మాణం వివిధ దశలో ఆగిపోయిందని, నాసిరకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను స్వాహా చేశారని ఆ లేఖలో పేర్కొన్నారు. 212 ఇళ్ళలో ఏ ఇంట్లోను నివసించేందుకు వీలులేదని అసంపూర్తిగా నిర్మించే ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు బిల్లులు రాబట్టిన ప్రభుత్వాన్ని మోసం చేశారని, ఈ వ్యవహారంపై నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ గుత్తేదారు, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ఈ ఇళ్ల గుత్తేదారును, అధికారులను ఈ ప్రభుత్వంలో కాపాడుతున్నది ఎవరో తేల్చాలని లేఖలో వివరించారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడసంఘం నేతలు



**నెల్లూరు, అగష్టు 26, ప్రభాతవార్త -వైద్యం :** రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ని నెల్లూరులో మంగళవారం జిల్లా గౌడ్ సంఘం కార్యదర్శి కోసూరు వెంకట సుబ్బయ్య గౌడ్, అనికేపల్లి మాజీ ఎంపీటీసీ కోసూరు పద్మగౌడ్ కలిసి నెల్లూరు జిల్లాలోని గౌడ సమస్యలు మీద చర్చించడం జరిగింది.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు

– డీఎంఅండ్‌హెచ్ఓ వి.సుజాత



**నెల్లూరు, అగష్టు 26, ప్రభాతవార్త -వైద్యం :** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధమని, అలాంటి పరీక్షలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ వి.సు జాత హెచ్చరించారు. నెల్లూరు డీఎం హెచ్ఓ కార్యాలయంలోని తన ఛాం బర్లో, జిల్లా వైద్య ఆరోగ్యశా ఖాధికారిణి డాక్టర్ వి.సుజాత, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం(పీసీ అండ్ పీఎన్ డీటీ యాక్ట్) జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని చెప్పారు. అలాగే ఆర్ఎంపీలు, స్కానింగ్ పేరీక్షలకు రెఫరల్ చేయకూడదని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల వైద్యులు పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించి స్కానింగ్ కేంద్రాలలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భస్థ పింగ లింగ నిర్ధారణ నిషేధ చట్టం(పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్) జిల్లా స్థాయి సలహా సంఘం చైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ కిరణ్ మాట్లాడుతూ ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 సర్వేలో పుట్టినప్పుడు లింగ నివృత్తి 1000 బాలురకు 1011 బాలికలు ఉన్నప్పటికి జిల్లాలో భ్రూణ హత్యలు పూర్తిగా అరికట్టే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ పిల్లలు పుట్టక ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశంలో కమిటీ సభ్యులు అనాటమి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణలతా రెడ్డి, పీడియాట్రిషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ కరిముల్లా, డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, డీడీ శివశంకర్‌రావు, డెమో కే.కనకరత్నం, ఎన్‌జీఓ ఎస్.కవితరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకం




**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి టీబీ ముఖ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న జంతు శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె. లావణ్య, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె. శోభారాణిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని టీబీ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ చలపతి గౌడ్ అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వ్యాధి గ్రస్తులకు దాతలు చొరవ చూపడం మంచి కార్యక్రమం అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇటువంటి వ్యాధిగ్రస్తులకు ఖరీదైన మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరువురు అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రామాంజనేయులు, వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీ, డాక్టర్ లీలావతి, టీబీ యూనిట్ అధికారి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు మరింత ఆదర్శవంతం కావాలి



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సీడీపీవో టి. శారద అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం ప్రాజెక్టు పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల 10వ తేదిలోగా చిన్నారుల బరువు, ఎత్తు తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి వైద్యుల సలహా మేరకు మందులు వాడుకునేలా వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈసీసీఈ యాక్టివేట్స్ ప్రకారం ప్రతి రోజూ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పరిశుభ్రంగా ఉంచుకునేలా చొరవ తీసుకోవడమే కాకుండా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం సమయపాలన పాటించలాన్నరు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారాన్ని లబ్దిదారులకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమా, కోటేశ్వరి, నిర్మల, నాగభూషణమ్మ, సురేఖ తదితరులు ఉన్నారు.

**Andhra Pradesh State Financial Corporation**
(Incorporated under the State Financial Corporation Act LXIII of 1951)
NELLORE BRANCH
Branch Office at Plot No.B12A, Industrial Estate, Dargamitta, Nellore - 524 004;
Email:Nellore@apsfc.com; website address:https://esfc.ap.gov.in; Phone:08612331600

**PUBLIC NOTICE**

This is to inform the general public that the Corporation (A.P.S.F.C) sanctioned a Medium Term Loan of Rs.300.00 Lakhs(Rupees Three Hundred Lakhs Only) to M/s.Hi-Tech Pharma, a Partnership firm, represented by its Managing Partner Sri N. Venkata Ramana Reddy and the loan is to meet additional working capital requirements for the existing unit engaged in manufacture of Premixes/Feed Supplements. The unit located at Pothireddy Palem (V), Kovur (M), SPSR Nellore District. The Corporation is calling for objections in respect of below mentioned property being offered to the Corporation as Collateral Security for the above medium term loan.
Description of Collateral Security: Item No.1: Freehold Interest in converted land admeasuring Ac.0.90 cents in Sy.Nos. 57 and 58, Pothireddypalem village and panchayat, Kovur Mandal, SPSR Nellore District and is bounded by North: Land belongs to Sri Jana Sreekanth; South: Bombay Road; East: Land belongs to Chiramana Sireesha; West: Land belongs to vendee.
Item No.2: Freehold Interest in converted land admeasuring Ac.0.60 cents in Sy.Nos.57 and 58, Pothireddypalem village and panchayat, Kovur Mandal, SPSR Nellore District and is bounded by North: Land belongs to Sri Dega Sreenivasulu; South: Partly land belongs to vendee and partly land belongs to Chiramana Sireesha; East: Partly land belongs to vendee and partly land belongs to Jana Malakondaiah; West: Irrigation canal.
The two items total extent admeasuring Ac.1.50 cents is a contiguous bit and commonly bounded by: North: Land belongs to D.Srinivasulu; South: Bombay Road; East: Partly land belongs to Smt.Chiramana Sireesha and Partly land belongs to Sri Jaana Malakondaiah @ Kondaiah; West: Irrigation canal;
The above property is owned by Smt.Nalubolu Sailaja, W/o.Sri N. Venkata Ramana Reddy, resident of Door No.4/4-1(old), 6-82/1(New), Opp: Municipal School, Main Road, Pothireddypalem (V), Kovur (M),SPSR Nellore District and she acquired right over the above properties by virtue of registered sale deed document Nos.2117/2016, dated 02-12-2016 and 912/2020, dated 27-05-2020, both the documents registered with Sub Registrar Office, Kovur, SPSR Nellore District. Now she is depositing the said original documents together with link documents and corroborated documents through registered memorandum of deposit of title deed by offering the above property as collateral security to the Corporation in consideration of availing of the aforesaid medium term loan of Rs.300.00 Lakhs sanctioned to M/s.Hi-Tech Pharma.
If any person / any institution having any right, title, claim or objections over the above properties, they may contact the undersigned with written representation along with the documentary evidence within seven days, failing which the Corporation will proceed further. We further inform that no body shall enter into any kind of agreement of sale for the above property during the subsistence of the loan sanctioned by this Corporation.
Place : Nellore
Date : 26.08.2025
Sd/- SENIOR BRANCH MANAGER
A.P. STATE FINANCIAL CORPORATION

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారి వారి పరిధిలో ప్రతి రోజూ పర్యటించి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వైభవంగా అష్టోత్తర నామ పూజలు



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహో త్స వాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాం కుశం రాఘవాచార్యులు, శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, అష్టోత్తర నామ పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లంకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఉభయకర్తలుగా కీలుకుప్ప రమేష్, సరిత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యమ్రంలో ఆలయ నిర్మాణకర్త దండి సురేష్, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## సాంకేతిక వైపు ప్రభుత్వం పరుగులు



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం పంచాయతీ చంద్రశేఖ రపురం గిరిజన కాలనీలో మంగళ ్వారం స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర ్మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ టి. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ముందుకు సాగుతు ందన్నారు. రేషన్ కార్డులో గతంలో జరిగిన మోసాలకు తావు లేకుండా స్మార్ట్ కార్డు వ్యవస్థకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మనకు దొరకడం కోవూరు నియోజకవర్గం అదృష్టం అన్నారు. అనంతరం స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగరాజు , పార్టీ ఉపాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, బూత్ కన్వీనర్ శివప్రసాద్ ఆచారి, రామకృష్ణ, జహంగీర్, తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న మార్బుల్ స్టోన్ వినాయకుడు




**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని మిక్స్‌డ్ కాలనీలో ఉన్న ఠాగూర్ టీమ్ బృందం సభ్యులు ప్రతి వినాయక చవితి సందర్భంగా జిల్లాలో ఎక్కడా లేని విధంగా నూతన సాంకేతిక పోకడలతో స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందుతూనే ఉన్నారు. ఈ సారి వినాయక చవితి సందర్భంగా బ్లాక్ మార్బుల్ స్టోన్ మూవింగ్ అనంత పద్మనాభ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఠాగూర్ టీమ్ బృందం సభ్యులను గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై కాకాణి ఫిర్యాదు



**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** పోలీసులను దుర్భాషలాడిన శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రునిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ఇతర వైసీపీ నేతలు నగరంలోని వేదయపాళెం పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాకాణి మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థలో ఒక ఉన్నతమైన బాధ్యతను నిర్వర్తించే శాసనసభ స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు దొండపూడి గ్రామంలో పోలీస్ అధికారుల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఎస్కార్ట్ ఆలస్యమైందని అయ్యన్నపాత్రుడు పోలీసు అధికారులను తిట్టడం, టిడిపి నాయకులు ఈలలు వేయడం, చప్పట్లు కొట్టడం బాధాకరమన్నారు. పోలీసుల ఆత్మాభిమానాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా అయ్యన్నపాత్రుని వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టారని ఆరోపించారు. అయ్యన్నపాత్రునిపై వెంటనే కేసు నమోదు చేసి, చర్యలు చేపట్టవల్సిందిగా ఎస్పీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం



**ఇనమడుగు( ఆగస్టు) 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం నూతన సాంకేతికతకు అద్దం పడుతూ స్మార్ట్ కార్డు వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో మంగళవారం ఇనమడుగు గ్రామంలో స్మార్ట్ కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, నేతలు నాగేశ్వరరావు, రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ చెంచమ్మ, రవీంద్రరెడ్డి, సురేంద్రరెడ్డి, బద్దిపూడి శ్రీనివాసులు, విజయ, దయాకర్, ఎస్‌కే సుభాన్, బీజేపీ నేత శ్రీహరి, తదితరులు ఉన్నారు.

## వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** వినాయకచవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్ శాఖ సలహాలు, తప్పక తీసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్థానిక డీఈ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో ఎలక్ట్రిక్ వైర్లు తగిలే విధంగా ఉంటే లైన్‌మెన్ గానీ, ఏఈకి గానీ తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉట్టి ఏర్పాటు చేసే ప్రాంతంలో కూడా కరెంటు లైన్‌కు దూరంగా ఉంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మండపాల దగ్గర సీరియల్ సెట్ల ఏర్పాట్ల సమయంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు విగ్రహాల నిమజ్జనాల సమయంలో రహదారిలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్లు విగ్రహాలకు తగిలే ప్రమాదాలు లేకుండా తగు చొరవ తీసుకోవాలన్నారు. వీటికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే డీఈ ఫోన్ నెం. 9440812010 , ఏఈ నెం. 9440812065 అనే నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు

**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో స్కూల్‌లో ముందస్తు వినాయచవితి వేడుకలు




ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లో మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.కరస్పాండెంట్ చిట్టిబాబు నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్దులు పర్యావరణానికి మేలు చేసే రకరకాలు విగ్రహాలు తయారు చేసి స్కూల్‌కి తీసుకొని వచ్చి ప్రదర్శించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ చిట్టిబాబు వినాయక చవితి యొక్క ప్రాధాన్యతను విద్యార్దులకు వివరించారు. తమ పాఠశాలలో ప్రతి పండుగను ఎంతో కోలహలంగా నిర్వహిస్తామని, ఆ పండుగ యొక్క విశిష్టత విద్యార్దులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్దులకు ప్రసాదాలు అందజేశారు.

## కాకాణి పరామర్శించిన కొండ్రెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** అక్రమ కేసులు నేపథ్యంలో ఇటీవల జైలు నుండి బెయిల్ పైన విడుదలైన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిగారిని నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిగారు మంగళ ్వారం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ఉన్నారు. మాజీ మంత్రి కాకాణిని కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, యేసునాయుడు, లంక రామశివారెడ్డి, కొండేటి నరసింహారావు, షేక్ ఖలీల్ తదితరులు ఉన్నారు.

## స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల కళ్ళలో కాంతులు

## జిల్లా ప్రజా రవాణాధికారి షేక్ షమీమ్



రాపూరు,ఆగష్టు26ప్రభాతవార్త : స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల కళ్ళలో కాంతులు విరజిల్లుతున్నాయని నెల్లూరు జిల్లా ప్రజా రవాణా అధికారిణి షేక్ షమీమ్ తెలిపారు. మంగళవారం ఆమె రాపూరులోని ఆర్టీసి బస్టాండ్‌ను, గ్యారేజ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఆగష్టు 15 నుండి ఆగష్టు 26 వరకు 11,41,000 మంది మహిళలు, రాపూరు డిపోలో 1,05,000ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారన్నారు. దీనికి గాను నాలుగు కోట్ల పది లక్షల ఆదాయం వారికి సమకూరిందన్నారు. జిల్లాలో గతంలో 45 శాతం మహిళా ప్రయాణికులు ప్రయాణించే వారని ప్రస్తుతం అది 59 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆక్యూపెన్సి రేషియో 68 శాతం నుండి 84 శాతానికి పెరిగినట్లు చెప్పారు. ప్రభుత్వం ఎక్కడి నుండైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయాణించే అవకాశమిచ్చినందున కొంత మంది మహిళలు ఆధార్ కార్డు జెరాక్స్ వెసులుబాటు కల్పించినా, ఒరిజనల్ ఆధార్ కార్డు అలవాటు చేసుకోవాలని సూచించారు. నెల్లూరు నుండి తిరుపతి, కావలి నాన్ స్టాప్ బస్సుల్లో ఉచిత ప్రయాణం అవకాశం లేనందున ఈ రూట్లలో బస్సు సర్వీసులు పెంచడం జరిగిందన్నారు. సేఫ్టి విషయంలో పుట్ బోర్డు మీద ప్రయాణించకుండా డ్రైవర్, కండక్టర్‌లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బస్సు సీట్లు పూర్తి స్థాయిలో నిండి వున్నా కూడా బస్సు ఆపి ప్రయాణికులను వారి ఇష్ట ప్రకారం ఎక్కే అవకాశాన్ని ఇవ్వాలని, కండక్టర్,డ్రైవర్‌లు ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలని సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో సిబ్బంది కొరత వుందని, రాపూరు డిపోలో 20 మంది సిబ్బందిని త్వరలో నియమిస్తామన్నారు. డిమాండ్‌కు అణుగునంగా బస్సులను అన్ని మార్గాలలో నడుపుతున్నామని ఆమె తెలిపారు. అనంతరం ఆమె డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారెజి సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈమె వెంట రాపూరు డిపో మేనేజర్ అనీల్ కుమార్, పలువురు సిబ్బంది, యూనియన్ నాయకులు వున్నారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద నిరంతర నిఘా అవసరం

**– డీఆర్ఓ హుస్సేన్ సాహెబ్**



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** ఈవీఎంలు, వీవీ ప్యాట్ల గోడౌన్ల వద్ద నిరంతర నిఘా కొనసాగాలని డీఆర్ఓ హుస్సేన్ సాహెబ్ అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్నికల గోడౌన్లను మంగళవారం నెల్లూరు ఆర్డీఓ అనూషతో కలిసి డీఆర్ఓ హుస్సేన్ సాహెబ్ పరిశీలించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల గోడౌన్ల వద్ద ఆత్రి పగలు తేడా లేకుండా కట్టుదిట్టమైన నిఘా కొనసాగాలని అధికారులకు సూచించారు. గోడౌన్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరారు. పరిసర ప్రాంతాల్లోకి ఇతర వ్యక్తులను అనుమతించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ తహాశీల్దార్ షఫీ మాలిక్, ఆర్డీఓ కార్యాలయ ఏవో నిర్మలానంద బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** వీపీఆర్ నివాసంలో మంగళవారం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో యువనాయకుడు డాక్టర్ అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అర్జున్‌రెడ్డి ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ సుప్రజ మురళి, బుచ్చి అర్బన్ అధ్యక్షుడు జి. శ్రీనివాసరావు, రూరల్ అధ్యక్షుడు బెజవాడ జగదీష్, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.





























## మెడికవర్లో అరుదైన స్టెమ్ సెల్ మార్పిడి



**నెల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఒక గొప్ప విజయాన్ని సాధించింది. తిరుపతికి చెందిన 57 ఏళ్ల వ్యక్తికి మల్టిపుల్ మైలోమా అనే రక్త క్యాన్సర్ కోసం ఆటోలోగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ ట్రాన్స్ ప్లాంట్(స్వంత మూల కణాల మార్పిడి) అనే చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. నెల్లూరు నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ జి.రంగ రామన్ మాట్లాడుతూ ఈ చికిత్స కోసం ఎంత ఖర్చు అయినప్పటికి ప్రభుత్వ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఉచితంగా అందించామన్నారు. మల్టిపుల్ మైలోమా అనేది ఎముక మజ్జ(బోన్ మ్యారో)లో ఉండే ప్లాస్మా కణాలను ప్రభావితం చేసే ఒక రకమైన రక్త క్యాన్సర్ అని పేర్కొన్నారు. ఆటోలో గస్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ అనేది ఈ క్యాన్సర్‌కు ఒక అధునాతన చికిత్స అన్నారు. ఈ పద్దతిలో ముందుగా రోగి నుంచే ఆరోగ్యవంతమైన మూల కణాలను(స్టెమ్ సెల్స్) సేకరించి భద్రపరిచి ఆ తర్వాత, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి రోగికి ఎక్కువ మోతాదులో కీమోథెరపీ ఇచ్చామన్నారు. తరువాత భద్రపరిచిన మూల కణాలను తిరిగి రోగి శరీరంలోకి ఎక్కించడం ద్వారా ఈ కొత్త మూల కణాలు కొత్త ఆరోగ్యవంతమైన రక్త కణాలను ఉత్పత్తి చేస్తాయన్నారు. ఈ చికిత్స రోగికి దీర్ఘకాలికంగా ఉపశమనం అందించడంలో సహాయపడు తుందన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్, క్యాన్సర్ చికిత్స, కీమోథెరపీ వంటి ఖర్చుతో కూడుకున్న వైద్య సేవలను ఈ పథకం ద్వారా ఉచితంగా పొందవచ్చని, దీని వల్ల ఆర్థిక భారం లేకుండా మల్టిపుల్ మైలోమా రోగులు మెరుగైన వైద్యం పొందుతున్నారన్నారు. ఈ రోగికి హై ఇంటెన్సిటీ కీమోథెరపీ, స్టెమ్ సెల్ ఇన్ఫ్యూషన్ చికిత్సలు పూర్తయ్యాయని చికిత్స తర్వాత ఏర్పడిన బలహీనత వంటి సమస్యలను వైద్య బృందం సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. రోగి ఆరోగ్యం వేగంగా మెరుగుపడి, చికిత్స ప్రారంభించిన 14 రోజులకే కొలుకొని ఆరోగ్యకరంగా డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఆటోలోగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ అనేది మల్టిపుల్ మైలోమా లాంటి తీవ్రమైన రక్త క్యాన్సర్‌కు అత్యంత ప్రభావవంతమైన చికిత్స అని ఈ విజయం నెల్లూరు, చుట్టు పక్కల ప్రాంతాల రోగులకు కొత్తఆశను ఇచ్చిందన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ నెల్లూరులో క్యాన్సర్ చికిత్సలో అగ్రగామిగా నిలుస్తూ, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ తరహా అత్యాధునిక వైద్య సేవలను అందిస్తోంది. ఈ అవకాశాన్ని నెల్లూరు, తిరుపతి, కడప, ఒంగోలు జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ హెడ్ జి.రంజిత్ రెడ్డి, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ హెడ్ పవన్ వివరించారు.

## ముస్తాబవుతున్న భారీ గణనాథుడు.



**కావలి, ఆగష్టు 26, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ కలుగోల శాంభవి దేవి ఆలయ ప్రాంగణం నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కావలి మాజీ ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడు వినాయక చవితి పర్వదినం సందర్భంగా 20 అడుగుల ఎత్తులో 12 అడుగుల వెడల్పుతో ప్రజలకు భక్తులకు కనువిందు కలిగించేవిధంగా మంగళవారం ముస్తాబు చేస్తున్నారు గణనాథుడి మండపం అంతా సినీ సెట్టింగులతో రకరకాల దేవత విగ్రహాలతో భక్తులను ప్రజలను మైమరిపించి అందరిని ఆకర్షించే విధంగా భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగింది గణనాధుని నవరాత్రి ఉత్సవాలు తేదీ. 27/08 /2025 బుధవారం నుండి తేదీ. 04/09/2025 గురువారం వరకు జరుగును ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా తొమ్మిది రోజులపాటు జరుగు గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరుగుతుంది బ్రహ్మశ్రీ తియ్యబిండి కళ్యాణ్ ఆచార్యుల వారి బృందం చే ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు దశ హారతుల కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగును ప్రతిరోజు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణము ,పరిసర ప్రాంతాలంతా ఎంతో సుందరంగా అలంకరించడం జరిగింది గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను చాటుకున్నాయి ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన ఏర్పాట్లతో చేయడంతో ఈ ఉత్సవాలు ప్రాధాన్యతను సంతరించుకున్నయి ఈ ఉత్సవాలకు కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు వేలాదిగా పాల్గొంటూ ఉండటం జరుగుతుంది చివరి రోజు అయిన సెప్టెంబర్ 4వ తేదీ గురువారం ఉట్టి కొట్టు మహోత్సవము లడ్డు వేలం పాట నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమాల్లో యువత మరియు కావలి పట్టణ ప్రముఖులు పోటీ పడటం జరుగుతుంది, 108 మంది చిన్నారి జ్యోతులతో విద్యుత్ దీప కాంతులతో బాణాసంచా శబ్దములతో డిజె సౌండ్ సిస్టంతో డప్పు మరియు మంగళ వాయిద్యాలతో శ్రీ గణేష్ మహరాజ్ గ్రామోత్సవం మరియు నిమజ్జన కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకోవడం జరుగుతుంది ఈ గ్రామోత్సవం కని విని ఎరుగుని రీతిలో జరుగుతుంది గ్రామోత్సవాన్ని చూసేందుకు ఎంతో మంది ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని చూసి తరిస్తారు

## ఘనంగా విశ్వమాత మదర్ థెరరిస్సా జయంతి.



**కావలి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** విశ్వమాత మదర్ థెరరిస్సా 115వ జయంతి వేడుకలు ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు పర్యవేక్షణలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు భాష మరియు స్వచ్ఛంద సంస్థల నిర్వహకుల ఆధ్వర్యంలో కావలి రామ్మూర్తి పేట లోని డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ప్రజా వైద్యశాల నందు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటమునకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ ప్రభాకర్ నాయుడు, షేక్ బాషా, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మాట్లాడారు మదర్ థెరరిస్సా తేది 26-08-1910 న ఆల్బెనీయ దేశంలో జన్మించిన రోమన్ క్యాతలీక్ సన్యాసిని భారత దేశమునకు సందర్శకురాలిగ రావడం జరిగిందన్నారు భారతదేశం పౌరసత్వం పొంది, 1950వ సం లో మిషనరీస్ అఫ్ చారిటిని, కలకత్తా నగరం నందు స్థాపించి, భారత దేశంలోనె కాక ఇతర దేశములలో కూడ వ్యాపించెల, మార్గదర్శం వహించి, మురికి వాడల్లో అభాగ్యులు, నిరుపేదలకు, అనాదలకు, కుష్ఠ, క్షయ, వ్యాధి గ్రస్తులకు, మరణశయ్య పై ఉన్నవారికి, మదర్ థెరరిస్సా, చెరగని నవ్వు, కళ్ళల్లో కరుణ, నిష్కల్మష మనస్సుతో, వ్యక్తి గత జీవితాన్ని, త్యాగం చేసి, వారికి అమ్మగ మారి, సేవాభావం, అంకితభావం, దయాగుణంతో ఎన్నో సేవలు అందించాలేన్నారు మదర్ థెరిస్సా అందించిన విశిష్ట సేవలకుగాను మదర్ థెరిస్సా కు 1962లో పద్మశ్రీ, 1972లో నెహ్రూ అవార్డు, 1979లో నోబెల్ బహుమతి, 1980లో భారత రత్న పురస్కారాలు లభించాయి, మదర్ థెరిస్సా తేది 05-09-1997 న మరణించే నాటికి 123దేశాలలో, 610 సంఘాలు కలిగి, హెచ్ఐవి, ఎయిడ్స్, కుష్ఠ, క్షయ, వ్యాధి గ్రస్తులకు, ధర్మశాలలు, అనాధ శరణాలయాలు, పాఠశాలలు స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాలకు, వ్యాధి గ్రస్తులకు ఎనలేని సేవలుఅందించారు, మిషనరీస్ అఫ్ చారిటి సభ్యులు, ఇప్పటికి ఎన్నోవిశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## వివిధ అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్ వై. ఓ.నందన్





**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 26, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక హరనాథపురం కూడలిలోని యోగాభ్యాసం కళాకృతుల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాంగణం పరిసరాల్లో మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక డివిజన్ పరిధిలో రోడ్డు ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ నెల్లూరు నగరంలోని స్థానిక రామలింగాపురం ప్రధాన అండర్ బ్రిడ్జి రోడ్డు పనులలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయంలోపు పనులను నాణ్యతతో పూర్తిచేసి బ్రిడ్జి రవాణా మార్గాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటర్ విద్యార్థికి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల ఆర్థిక సహాయం



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** అసలే పేద కుటుంబం. తండ్రి దివ్యాంగుడు. పేదరికంతో కుటుంబ పోషణ గడపడం కష్టం గా మారిన కుటుంబానికి విపిఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాళెం గ్రామానికి చెందిన పొన్నవాడ ప్రమోద్ కుమార్ అనే విద్యార్థికి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నెల్లూరు నగరంలోని విశ్వ సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (M.Pc) గ్రూప్ లో విద్యనభ్యసించే ప్రమోద్ కుమార్ కు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫీజు ఖర్చులకు గాను గత సంవత్సరం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫీజు పుస్తకాలు రైతుల ఖర్చులకు గాను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## వినాయకచవితికి మట్టి వినాయకులను పూజించాలి



**నెల్లూరు, ఆగస్టు26 ప్రభాతవార్తవిద్య :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు మట్టి వినాయకులను పూజించి పర్యాపరణ పరిరక్షణకు ఉపకరించాలని జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లాప్రధాన కార్యాలయంలో విద్యార్ధి ఇంగ్లీషుమీడియం పాఠశాల నిర్వాహకులు పట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు పర్యావరణంపై అవగాహన కల్పించేలా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీచేస్తున్న పాఠశాల యాజమాన్యాన్నా అభినందించారు. అలాగే మట్టి వినాయకుని తయారుచేసే సమయంలోనే తులసి విత్తనాలను మట్టిలోకలిసి ప్రతిమలను చేయటం ద్వారా గననాదుని నిమర్జనం చేసిన తరువాత ఆ మట్టిలోనుండి తులసి మెక్కలు ఉత్పన్నమౌతాయన్నారు. దీంతో పర్యావరణం సుబిష్కంగా ఉంటుందని తెలిపారు. అనంతరం నాయకులను ప్రతిమలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి గనుకుల కిషోర్, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, రూరల్ ఇన్‌చార్జ్ పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడి హరికుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన కావలి ఎమ్మెల్యే



**కావలి ఆగస్టు 26, ప్రభాత వార్త:** కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని కావలి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తెలియజేశారు

## వినాయక చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి



**చేజర్ల ఆగష్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని చేజర్ల ఎస్ఐ జె .తిరుమలరావు పేర్కున్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వాహకులు ఆన్‌లైన్‌లో అనుమతులు పొందవచ్చునని అన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న తరువాత పోలీసు అధికారులు మండప స్దలాన్ని తనీఖి చేసి నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా నిరభ్యంతర పట్టాను జారి చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్దంగా ఎవ్వరైనా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు . వినాయక చవిత ఉత్సవాలు గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సహలతో జరుపుకోవాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాలు పడినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డిజెలకు, లౌడ్ స్పీకర్లకు, అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవన్నారు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వయోజనులను అక్షరాస్యులుగా తీర్చాలి



**వింజమూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ సీతారామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీపీ ఐ.మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మండలంలో 15 సంవత్సరాలకు పైబడిన నిరక్షరాస్యులుగా ఉన్న వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలో 1664 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి 164 మంది వాలటీర్‌టీచర్లను నియమించి పది మందికి ఒకరుగా టీచర్‌ను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మార్చి నెలలో వారికి మూల్యాంకనం చేసి ఉత్తీర్ణత సర్టిఫికేటును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రోజుకు ఒక గంట చొప్పున వాలంటరీ టీచర్స్ స్వచ్ఛందంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, వయోజన విద్యా సూపర్‌వైజర్ అంకారావు, ఏపీఎం సుధాకరరావు, ట్రైనింగ్ టీచర్స్ చలమయ్య తదితరులు ఉన్నారు.